# 66TH JUNIOR NATIONAL BALL BADMINTON CHAMPIONSHIP

**D.Mahesh b.sc.dairy** secured third place in 66th Junior National ball badminton championship, at Dindigal, Tamil Nadu 18-4-22



మహేశ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఇందిరాదేవి, అధ్యాపకులు

## జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్‌లో పరకాల విద్యార్థి ప్రతిభ

పరకాల, ఏప్రిల్ 18 : జాతీయ స్థాయి జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రతిభ చూపి, మూడో స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ ఇందిరాదేవి తెలిపారు. ఇటీవల తమిళనాడులోని దిండిగల్‌లో జరిగిన పోటీలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న డీ మహేశ్ మూడో స్థానంలో నిలిచాడు. కాగా, కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థి మహేశ్‌తోపాటు కోచ్ జీ సాంబయ్య, ఇన్‌చార్జి రవికుమార్‌ను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, అరుణ, ఓదెలు, సుస్మిత, అనిల్‌కుమార్, కుమారస్వామి, సంజయ్, రమ్యశ్రీ, స్వప్న, వంశీ, కృష్ణమాచార్య, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహేష్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ఇందిరాదేవి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి ఉపాధ్యాయుల అభినందనలు



విద్యార్థి మహేశ్ ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**పరకాల, ఏప్రిల్ 18(ప్రభన్యూస్)** : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ డైరీ చదువుతున్న విద్యార్థి మహేశ్ 66వ జూనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ 2021-2022 దిండిగల్ తమిళనాడు రాష్ట్రంలో జరిగిన పోటీలలో జాతీయ స్థాయిలో మూడవ స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ ఇందిరాదేవి ఆధ్వర్యంలో విద్యార్థి మహేశ్‌ను, కళాశాల కోచ్ డి సాంబయ్యను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇందిరాదేవి మాట్లాడుతూ కళాశాలలో స్పోర్ట్స్ మరియు కల్చరల్ అంశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహం కల్పిస్తామని అన్నారు. విద్యార్థికి మహేశ్ కు జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో గుర్తింపు రావడం సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం డాక్టర్ ఎం నవీన్, డాక్టర్ ఎం అరుణ, డాక్టర్ ఓదెలు, సిహెచ్ సుస్మిత, ఎం రవికుమార్, ఎ అనిల్ కుమార్, ఆర్ కుమార్, దుప్పటి సంజయ్, రమ్యశ్రీ, స్వప్న, టి వంశీ, ఎ కృష్ణమాచార్య నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.